
# GUEST LECTURE
# ON
# RECENT APPROACHES IN NATURAL PRODUCTS RESEARCH FOR DRUG DISCOVERY
# (1-02-23)


---

PG Department of Chemistry organised a guest lecture on "**Recent Approaches in Natural products research for drug discovery**" by Dr. K. Suresh Babu. Principal Scientist, IICT, Hyderabad on 1st February, 2023. The lecture was attended by 98 studens and fsix faculty members.

The guest speaker was heartily welcomed by Smt. K. Swathi, faculty of Chemistry Department. The guest speaker Dr. K. Suresh Babu, having 20 years of research experience in Natural Product Chemistry. He worked on extraction, isolation and characterisation of natural products from various plant materials. The session was very interactive and students participated enthusiastically. In the beginning Dr. Suresh Babu gave the introduction, sources and medicinal importance of natural products. Later he explained extraction methods, isolation, characterisation and purification techniques for natural products.
The vote of thanks was given by Dr. K. Kiran Kumar, Faculty of PG Chemistry. Department presented a small token of appreciation to the valuable guest.

As per the feedback received from the participants it was very good learning experience, the lecture helped them in their understanding the chemistry of natural products.


GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
KBN College, Sheik Raja Hospital Rd, Vinchipeta,
Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.516058°
Long 80.609906°
01/02/23 09:32 AM GMT +05:30
Google


GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
KBN College, Sheik Raja Hospital Rd, Vinchipeta,
Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.516058°
Long 80.609906°
01/02/23 09:34 AM GMT +05:30
Google



**ఆంధ్రప్రభ**

## ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న డా॥ కే . సురేష్‌బాబు

**వన్‌టౌన్, ఫిబ్రవరి 2 (ప్రభ న్యూస్):** రసాయన శాస్త్ర విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపాల్ సైంటిస్ డాక్టర్ కే సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సహజ ఉత్పత్తుల ద్వారా ఔషధ ఆవిష్కరణలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హజరైన డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. సహజ వనరుల నుంచి ఉద్భవించిన బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫైటోకెమికల్ విశ్లేషణ ఔషధ పరిశోధనలో చాలా కీలకమన్నారు. విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న మార్పులను, ఆవిష్కరణలపై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలన్నారు. తద్వారా ఉత్తమంగా ఎదగటానికి, అత్యుత్తమ ఆవిష్కరణలను చచేయటానికి అవకాశముంటుందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు. అందుకోసమే ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు విభాగాధిపతి డాక్టర్ జీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Date: 03/02/2023, Edition: Vijayawada, Page: 13
Source : https://epaper.prabhanews.com/

## విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రసాయన శాస్త్ర విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపాల్ సైంటిస్ డాక్టర్ కే సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సహజ ఉత్పత్తుల ద్వారా ఔషధ ఆవిష్కరణలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హజరైన డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. సహజ వనరుల నుంచి ఉద్భవించిన బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫైటోకెమికల్ విశ్లేషణ ఔషధ పరిశోధనలో చాలా కీలకమన్నారు. విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న మార్పులను, ఆవిష్కరణలపై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలన్నారు. తద్వారా ఉత్తమంగా ఎదగటానికి, అత్యుత్తమ ఆవిష్కరణలను చచేయటానికి అవకాశముంటుందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు. అందుకోసమే ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు విభాగాధిపతి డాక్టర్ జీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**ABN ఆంధ్రజ్యోతి**

అధ్యాపకులు పాల్గొన్నారు.

### కేబీఎన్‌లో సెమినార్

**వన్‌టౌన్ :** ఔషధ పరిశోధనలపై దృష్టిపెట్టాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సురేష్‌బాబు సూచించారు. కేబీఎన్ కళాశాల పీజీ రసాయన విభాగం ఆధ్వర్యంలో గురువారం సహజవనరులతో ఔషధ ఆవిష్కరణలు అంశంపై జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఔషధాలకు సంబంధించి శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. సెమినార్‌కు అధ్యక్షుడుగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వినారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.



/2023, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 13
Source : https://epaper.andhrajyothy.com

**ప్రజాశక్తి**

# 'ఔషధ ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి పెట్టాలి'



సదస్సులో ప్రసంగిస్తున్న ఐఐసిటి ప్రిన్సిపల్ సురేష్‌బాబు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** రసాయన శాస్త్ర విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపాల్ సైంటిస్ డాక్టర్ కే. సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సహజ ఉత్పత్తుల ద్వారా ఔషధ ఆవిష్కరణలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. సహజ వనరుల నుంచి ఉద్భవించిన బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫైటోకెమికల్ విశ్లేషణ ఔషధ పరిశోధనలో చాలా కీలకమన్నారు. విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న మార్పులను, ఆవిష్కరణలపై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలన్నారు. తద్వారా ఉత్తమంగా ఎదగటానికి, అత్యుత్తమ ఆవిష్కరణలను చేయటానికి అవకాశముంటుందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు. అందుకోసమే ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డాక్టర్ జీ. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Date: 2023-02-03, Edition:NTR, Pg.No: 4
Source: https://epaper.prajasakti.com

**ఈనాడు**

epaper.eenadu.net

# విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న సురేష్‌బాబు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఔషధ ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ కె.సురేష్ బాబు అన్నారు. కొత్తపేట కేబీఎన్ పీజీ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సహజ ఉత్పత్తుల ద్వారా ఔషధ ఆవిష్కరణలు అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ పీఎల్ రమేష్, ఎం.వెంకటేశ్వరరావు, విభాగాధిపతి జి.కృష్ణవేణి పాల్గొన్నారు.

Date : 03/02/2023 EditionName :
ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo : 06

**సాక్షి**

# వస్తున్న మార్పులపై పట్టు సాధించాలి



మాట్లాడుతున్న సురేష్‌బాబు

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** రసాయన శాస్త్ర విద్యార్థులు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులపై పట్టు సాధించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపాల్ సైంటిస్ డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. కేబీఎన్ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యాన గురువారం 'సహజ ఉత్పత్తుల ద్వారా ఔషధ ఆవిష్కరణలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ సహజ వనరుల నుంచి ఉద్భవించిన బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫైటోకెమికల్ విశ్లేషణ ఔషధ పరిశోధనలో చాలా కీలకమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ వస్తున్న మార్పులను విద్యార్థులకు తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Date: 03/02/2023, Edition: Vijayawada (Vijayawada West), Page: 9
Source : https://epaper.sakshi.com/